కరపత్రాలను ఆవిష్కరిస్తున్న అధికారులు, క్లబ్ ప్రతినిధులు

సైన్స్ దినోత్సవాన్ని విజయవంతం చేయాలి

తొర్రూరు, ఫిబ్రవరి 20: జాతీయ సైన్స్ దినోత్సవంలో ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులు పాల్గొని విజయవంతం చేయాలని సీడబ్ల్యూసీ చైర్‌పర్సన్ డాక్టర్ ఎస్ నాగవాణి కోరారు. లయన్స్ క్లబ్ ఆఫ్ పెద్దవంగర ఆధ్వర్యంలో ఈ నెల 27న పెద్దవంగర ఎక్స్ రోడ్డు సాయి గార్డెన్‌లో జరుగనున్న జాతీయ సైన్స్ దినోత్సవ ఎగ్జిబిషన్, సైన్స్ డ్రామా, శాస్త్రవేత్తలతో ముఖాముఖి కార్యక్రమాలు ఉంటాయన్నారు. మంగళవారం ఆమె కరపత్రాలను ఆవిష్కరించి మాట్లాడారు. విద్యార్థులలో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించి, సృజనాత్మకతను వెలికి తీయడానికి, ఈ కార్యక్రమాలు ఉపయోగపడుతాయన్నారు. ఈ కార్యక్రమంలో మండల నోడల్ ఆఫీసర్ బుచ్చయ్య, పెద్దవంగర నోడల్ ఆఫీసర్ బుదారాపు శ్రీనివాస్, ఏదునూరి సిరి శ్రీనివాస్, లయన్స్ క్లబ్ అధ్యక్షుడు పాల్గొన్నారు.

పదో విద్యార్థులకు పరీక్ష సామగ్రి అందిస్తున్న నరేశ్

విద్యార్థులకు పరీక్ష సామగ్రి అందజేత

కురవి(సీరోలు), ఫిబ్రవరి 20 : సీరోలు మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువుతున్న విద్యార్థులకు మంగళవారం పురుషోత్తమయగూడెం గ్రామానికి చెందిన నరేశ్ (చంటి) పరీక్షా ప్యాడ్, పెన్నులు, పెన్సిల్స్, కంపాస్ బాక్సులను ఉచితంగా అందజేశారు. అదేవిధంగా మాజీ సర్పంచ్ శ్యామల రంగమ్మ విద్యార్థులకు సాయత్రం స్పెషల్ తరగతుల కోసం 15 రోజులకు సరిపడా స్నాక్స్‌ను అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు మక్కల వీరన్న, గవిని వెంకన్న, ఉపేందర్, తగరం రాము, అశోక్, రవి, సురేశ్, వెంకటేశ్, తిరుమలేశ్, రాజు, వీరన్న, వినయ్, సతీశ్ తదితరులు పాల్గొన్నారు.

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజలకు తెలియజేయునది ఏమనగా మహబూబాబాద్ జిల్లా, గూడూరు మండలం, తాళ్ళపాటి తండ తీగలవేణి కాపురస్తులగు శ్రీ ధరావతు రవీందర్, తండ్రి : బావుసింగ్, నివాసం: గ్రామం: తాళ్ళపాటి తండ తీగలవేణి, మండలం: గూడూరు, జిల్లా: మహబూబాబాద్ వీరు శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్ మహబూబాబాద్ బ్రాంచీ వారిని ఋణ సదుపాయం పొందుటకు హామీగా ఈ దిగువ షెడ్యూల్ ఆస్తిని తమ రిజిష్టర్ విక్రయ దస్తావేజు నెం. 6501/2022, తేది: 25-05-2022 మహబూబాబాద్ సబ్ రిజిస్ట్రార్ వారి సమక్షములో రిజిష్టర్ కాబడిన దాని ద్వారా సంక్రమించిన ఆస్తిని హామీగా ప్రతిపాదించగా సదరు శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్ వారు తమ సమ్మతిని తెలిపియున్నారు. సదరు షెడ్యూల్ ఆస్తి విషయమై గాని సదరు ఋణ సదుపాయ విషయమైగాని ఎవరికేని ఎలాంటి అభ్యంతరములు ఉన్నచో ఈ ప్రకటన వెలువడిన (5) దినములలో తగు ఆధారములతో ఈ దిగువ తెలిపిన అడ్రస్ యందు సంప్రదించగలరు. లేని యెడల ఎలాంటి అభ్యంతరములు లేవని తలచి సదరు ఋణ సదుపాయ విషయమై పై కంపెనీ వారు తదుపరి చర్యలు గైకొందురు. గడువు తర్వాత వచ్చిన అభ్యంతరములు పరిగణలోకి తీసుకోబడవు.

షెడ్యూలు ఆస్తి: మహబూబాబాద్ జిల్లా, మహబూబాబాద్ మండలం, మహబూబాబాద్ మున్సిపాలిటీ సర్వేనెం. 577/C/3, ప్లాట్ నెం. 35లోని ఖాళీస్థల విస్తీర్ణం : 180 చ.గ.లు సమము 150.50 చ.మీ.లు గల దానికి హద్దులు: తూర్పు: ప్లాట్ నెం. 22, పడమర: 30ఫీట్ల ప్రహాజుడు రోడ్డు, ఉత్తరం: ప్లాట్ నెం. 34, దక్షిణం: ప్లాట్ నెం. 36.

తేది. 20-02-2024

ఇట్లు: **బి. ఆనంద్ కుమార్,** అడ్వకేట్, మహబూబాబాద్, 506 101, Cell: 9440241819.

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజలకు తెలియజేయునది ఏమనగా మహబూబాబాద్ జిల్లా, కురవి మండలం, కురవి కాపురస్తులగు శ్రీ ఆయంచ రాంబాబు, తండ్రి : వీరభద్రమ్మారి, నివాసం: గ్రామం: కురవి, మండలం: కురవి, జిల్లా: మహబూబాబాద్ వీరు శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్ మహబూబాబాద్ బ్రాంచీ వారిని ఋణ సదుపాయం పొందుటకు హామీగా ఈ దిగువ షెడ్యూల్ ఆస్తిని తమ రిజిష్టర్ విక్రయ దస్తావేజు నెం. 13/2017, తేది: 02-01-2017 మహబూబాబాద్ సబ్ రిజిస్ట్రార్ వారి సమక్షములో రిజిష్టర్ కాబడిన దాని ద్వారా సంక్రమించిన ఆస్తిని హామీగా ప్రతిపాదించగా సదరు శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్ వారు తమ సమ్మతిని తెలిపియున్నారు. సదరు షెడ్యూల్ ఆస్తి విషయమై గాని సదరు ఋణ సదుపాయ విషయమైగాని ఎవరికేని ఎలాంటి అభ్యంతరములు ఉన్నచో ఈ ప్రకటన వెలువడిన (5) దినములలో తగు ఆధారములతో ఈ దిగువ తెలిపిన అడ్రస్ యందు సంప్రదించగలరు. లేని యెడల ఎలాంటి అభ్యంతరములు లేవని తలచి సదరు ఋణ సదుపాయ విషయమై పై కంపెనీ వారు తదుపరి చర్యలు గైకొందురు. గడువు తర్వాత వచ్చిన అభ్యంతరములు పరిగణలోకి తీసుకోబడవు.

షెడ్యూలు ఆస్తి: మహబూబాబాద్ జిల్లా, కురవి మండలం, కురవి గ్రామపంచాయితీ పరిధిలోని సర్వేనెం. 870/A, 870/B, 870/C, 871/A, 871/B, 871/C, 871/D, 871/E, 871/F (C.No. 614/99/WRO/W4, Ref.No. 32/GPK/99) మింజాంలే ప్లాట్ నెం. 19 పార్ట్‌లోని ఖాళీస్థల విస్తీర్ణం : 150 చ.గ.లు సమము 125.41 చ.మీ.లు గల దానికి హద్దులు: తూర్పు: ప్లాట్ నెం. 19 లోని స్థలము, పడమర: 33ఫీట్ల ప్రహాజుడు రోడ్డు, ఉత్తరం: ప్లాట్ నెం. 13 పార్టు లోని మిగతా స్థలం, దక్షిణం: ప్లాట్ నెం. 12లోని అమ్మినవారి స్థలము.

తేది. 20-02-2024

ఇట్లు: **బి. ఆనంద్ కుమార్,** అడ్వకేట్, మహబూబాబాద్, 506 101, Cell: 9440241819.

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజలకు తెలియజేయునది ఏమనగా మహబూబాబాద్ జిల్లా, కురవి మండలం, కురవి కాపురస్తులగు శ్రీ ఆయంచ రాంబాబు, తండ్రి : వీరభద్రమ్మారి, నివాసం: గ్రామం: కురవి, మండలం: కురవి, జిల్లా: మహబూబాబాద్ వీరు శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్ మహబూబాబాద్ బ్రాంచీ వారిని ఋణ సదుపాయం పొందుటకు హామీగా ఈ దిగువ షెడ్యూల్ ఆస్తిని తమ రిజిష్టర్ విక్రయ దస్తావేజు నెం. 13517/2021, తేది: 29-10-2021 మహబూబాబాద్ సబ్ రిజిస్ట్రార్ వారి సమక్షములో రిజిష్టర్ కాబడిన దాని ద్వారా సంక్రమించిన ఆస్తిని హామీగా ప్రతిపాదించగా సదరు శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్ వారు తమ సమ్మతిని తెలిపియున్నారు. సదరు షెడ్యూల్ ఆస్తి విషయమై గాని సదరు ఋణ సదుపాయ విషయమైగాని ఎవరికేని ఎలాంటి అభ్యంతరములు ఉన్నచో ఈ ప్రకటన వెలువడిన (5) దినములలో తగు ఆధారములతో ఈ దిగువ తెలిపిన అడ్రస్ యందు సంప్రదించగలరు. లేని యెడల ఎలాంటి అభ్యంతరములు లేవని తలచి సదరు ఋణ సదుపాయ విషయమై పై కంపెనీ వారు తదుపరి చర్యలు గైకొందురు. గడువు తర్వాత వచ్చిన అభ్యంతరములు పరిగణలోకి తీసుకోబడవు.

షెడ్యూలుఆస్తి: మహబూబాబాద్ జిల్లా, కురవి మండలం, కురవి గ్రామపంచాయితీ పరిధిలోని సర్వేనెం. 870/A, 870/B, 870/C, 871/A, 871/B, 871/C, 871/D, 871/E & 871/F (C.No. 614/99/WRO/W4, Ref.No. 32/GPK/99) ప్లాట్‌నెం. 19 (Part) లోని స్థల విస్తీర్ణం : 100 చ.గ.లు సమము 83.61 చ.మీ.లు గల దానికి హద్దులు: తూర్పు: 33ఫీట్ల పడల్పు రోడ్డు, పడమర: ప్లాట్ నెం. 13, ఉత్తరం: ప్లాట్ నెం. 19 పార్టు, దక్షిణం: ప్లాట్ నెం. 18.

తేది. 20-02-2024

ఇట్లు: **బి. ఆనంద్ కుమార్,** అడ్వకేట్, మహబూబాబాద్, 506 101, Cell: 9440241819.

ఎండిపోతున్న మొక్కలు

- కళావిహీనంగా పల్లెప్రకృతి వనం
- నీళ్లు పట్టేవారు లేక వెలవెల..
- వాడిపోతున్న మొక్కలు

నర్సింహులపేట, ఫిబ్రవరి 20: పచ్చని చెట్లు-ప్రగతికి మెట్లు అని భావించిన గత కేసీఆర్ సర్కార్ ఊరూరా పల్లె ప్రకృతివనాలను ఏర్పాటు చేసింది. ఎకరం నుంచి అర ఎకరం స్థలంలో తీరొక్క మొక్కలను నాటి, నిత్యం వాటిని పర్యవేక్షిస్తూ ప్రజలకు ఆహ్లాదాన్ని పంచేలా తీర్చిదిద్దింది. కానీ, ప్రస్తుతం అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం పల్లె ప్రకృతి వనాలను గాలి వదిలేసింది. గ్రామాల్లో పంచాయతీ ప్రత్యేక అధికారులు పట్టించుకోకపోవడంతో పల్లె ప్రకృతివనాల్లో మొక్కలు ఎండిపోతున్నాయి. వాటి వైపు కన్నెత్తి చూసే వారులేక పశువులు మేస్తున్నాయి. మండలంలోని బొజ్జన్నపేట గ్రామంలో సుమారు ఎకరం స్థలంలో ఏర్పాటు చేసిన పల్లె ప్రకృతి వనంలో మొక్కలు ఎండిపోతున్నాయి. నీరు పట్టేవారు లేక మాడిపోతున్నాయి. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి మొక్కలు ఎండిపోకుండా జాగ్రత్తలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

బొజ్జన్నపేట పల్లె ప్రకృతి వనంలో ఎండిపోతున్న మొక్కలు

సమావేశంలో మాట్లాడుతున్న డీఎస్పీ తిరుపతిరావు

విద్యార్థులు ఉన్నతస్థాయికి ఎదగాలి

డీఎస్పీ తిరుపతిరావు

మహబూబాబాద్ రూరల్, ఫిబ్రవరి 20 : విద్యార్థులు భవిష్యత్‌లో ఉన్నతస్థాయికి ఎదగాలని డీఎస్పీ తిరుపతిరావు అన్నారు. మంగళవారం పట్టణంలోని బాలికల ఉన్నత పాఠశాలలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పదో తరగతి విద్యార్థులకు నిర్వహించిన టాలెంట్ టెస్ట్ నిర్వహించగా, ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ.. పబ్లిక్ పరీక్షల సందర్భంగా విద్యార్థుల్లోని భయాన్ని పోగొట్టేందుకు టాలెంట్ టెస్ట్ ఎంతో ఉపయోగ పడుతుందన్నారు. కేలోత్ సాయికుమార్, సింహాద్రి, రాజేశ్, వినయ్ పాల్గొన్నారు.

రూ.4లక్షలు, కంప్యూటర్, ఇతర సామగ్రి అపహరణ

బయ్యారంలో మళ్లీ చోరీ

బయ్యారం, ఫిబ్రవరి 20 : మూడు రోజుల వ్యవధిలోనే బయ్యారంలో రెండు చోరీలు జరగడంతో ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. మండల కేంద్రంలోని బస్టాండ్ సెంటర్ ఎంఆర్ఎం, ఆన్‌లైన్ జిరాక్స్ సెంటర్‌లో సోమవారం అర్ధరాత్రి చోరీ జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మంగళవారం ఉదయం షాపు వెనక భాగంలో తలుపు తీసి ఉండడాన్ని గమనించిన స్థానికులు యజమానితో పాటు పోలీసులకు సమాచారమిచ్చారు. గార్ల ఎస్సై జిన్నత్ సిబ్బందితో కలిసి ఘటనా స్థలాన్ని పరిశీలించారు. క్లూస్ టీం సాయంతో వేలిముద్రలను సేకరించారు. షాపులో ఉన్న రూ.4 లక్షల నగదుతో పాటు రూ.లక్ష విలువైన కంప్యూటర్, ఇన్వర్టర్, ఇతర సామగ్రిని దొంగలు అపహరించారు. సుమారు రూ.2 లక్షల విలువ చేసే జిరాక్స్ మిషన్‌ను ధ్వంసం చేశారని బాధితుడు బీ మోహన్ తెలిపాడు. ఎలాంటి ఆనవాళ్లు దొరకకుండా సామగ్రిపై యాసిడ్ పోశారు. రెండు రోజుల క్రితం చోరీ జరిగిన ఎస్‌బీఐ ఏటీఎం సెంటర్‌కు కూతవేటు దూరంలోనే మళ్లీ దొంగతనం జరగడంతో స్థానికులు భయాందోళన గురవుతున్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.



ఆనవాళ్లు సేకరిస్తున్న క్లూస్ టీం

భక్తులకు గీతోపదేశం చేస్తున్న ప్రణవానందస్వామి

ఆధ్యాత్మిక జ్ఞానం పెంపొందించుకోవాలి

తొర్రూరు, ఫిబ్రవరి 20 : ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక జ్ఞానాన్ని పెంపొందించుకోవాలని జగద్గురు గీతా ఆశ్రమ వ్యవస్థాపకుడు ప్రణవానందస్వామి తెలిపారు. మంగళవారం మండలంలోని వెలికట్ట శివారులో జగద్గురు గీత ఆశ్రమ వార్షికోత్సవ వేడుకల్లో మనో నారాయణ శాస్త్రి ఆధ్వర్యంలో విశ్వశాంతి యజ్ఞం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రణవానంద స్వామి మాట్లాడుతూ.. ఆధ్యాత్మిక జీవితం గడపడం ద్వారా అపారమైన ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయన్నారు. ధ్యానం, ప్రార్థన, యోగా, శ్రద్ధ, భక్తి మొదలైన పద్ధతులు ఆధ్యాత్మిక జీవితానికి మార్గాలని తెలిపారు. మూఢనమ్మకాలు, జీవహింసను వీడాలన్నారు. ఈ కార్యక్రమంలో సత్యానంద ఆశ్రమ పీఠాధిపతి శ్రీహరి తీర్థస్వామి, చీరాల స్వరాజ్య ప్రచారకులు ప్రణవానందస్వామి, భక్తులు పాల్గొన్నారు.

బాధితుడికి మాజీ ఎమ్మెల్యే పరామర్శ

డోర్నకల్, ఫిబ్రవరి 20: బీఆర్ఎస్ పార్టీ డోర్నకల్ పట్టణ అధ్యక్షుడు, మహబూబాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ కత్తెరసాల విద్యాసాగర్‌కు సోమవారం గుండెపోటు రావడంతో ఖమ్మం అక్షర హాస్పిటల్‌లో స్టంట్ వేశారు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే ధరంసోత్ రెడ్యానాయక్ ఆయనను పరామర్శించారు. యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు.



విద్యాసాగర్‌ను పరామర్శిస్తున్న మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్

జూనియర్ కళాశాలలో వీడ్కోలు సమావేశం

గార్ల, ఫిబ్రవరి 20: ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మంగళవారం ఇంటర్ విద్యార్థులు వీడ్కోలు సమావేశం నిర్వహించారు. డీఐఈవో సత్యనారాయణ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ.. ప్రథమ, ద్వితీయ సంవత్సరం విద్యార్థులు వందశాతం ఉత్తీర్ణత సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ గోవిందరావు, రిటైర్ అధ్యాపకుడు యడ్ల అప్పారావు, అధ్యాపకులు రవీందర్, జోగ్య , శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న డీఐఈవో సత్యనారాయణ

గూడూరు నుంచి మేడారానికి బస్సు సర్వీస్

గూడూరు, ఫిబ్రవరి 20 : మండల కేంద్రం నుంచి మేడారం సమ్మక్క-సారలమ్మ జాతరకు వెళ్లే భక్తులకు గూడూరు బస్టాండ్ నుంచి బస్సు సౌకర్యం కల్పిస్తున్నట్లు ఆర్టీసీ అధికారులు తెలిపారు. మంగళవారం గూడూరు బస్టాండ్‌లో మేడారం వెళ్లే బస్సుల కోసం కౌంటర్, టెంటును ఏర్పాటు చేశారు. గూడూరు నుంచి మేడారం వెళ్లే పెద్దలకు రూ.290 పిల్లలకు రూ.170 టికెట్ ఉంటుందని తెలిపారు. మహిళలకు ఉచిత ప్రయాణమని, ఒరిజినల్ ఆధార్ కార్డును వెంట తెచ్చుకోవాలన్నారు. కండక్టర్లు ఎస్‌కే అంజద్ పాషా, భూక్యా రమేశ్, ఈశ్వర్, డ్రైవర్లు శ్రీనివాస్, రమేశ్ పాల్గొన్నారు. కాగా, మండల కేంద్రంలోని కేకే వాటర్‌ప్లాంట్ యజమాని కుమార స్వామి మేడారం జాతరకు వెళ్లే భక్తుల కోసం బస్టాండ్‌లో ఉచితంగా మినరల్‌వాటర్‌ను ఏర్పాటు చేశారు.

జాతరకు వెళ్లేందుకు బస్టాండ్‌కు వచ్చిన ప్రయాణికులు

ఎంపీ వద్దిరాజును కలిసిన కల్వల వాసులు

కేసముద్రం, ఫిబ్రవరి 20: రెండోసారి రాజ్యసభ సభ్యుడిగా నియమితులైన ఎంపీ వద్దిరాజు రవిచంద్రను మంగళవారం మండలంలోని కల్వల గ్రామానికి చెందిన రెడ్డి కుల స్తులు హైదరాబాద్‌లో కలిశారు. పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

ఎంపీ రవిచంద్రకు పుష్పగుచ్ఛం అందిస్తున్న గ్రామస్తులు

రాష్ట్ర స్థాయి సైన్స్ పోటీలకు విఘ్నేశ్ ఎంపిక

మహబూబాబాద్ రూరల్, ఫిబ్రవరి 20 : రాష్ట్ర స్థాయి సైన్స్ పోటీలకు మండలంలోని కంబాలపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి వెంపటి విఘ్నేశ్ ఎంపికయ్యాడు. మంగళవారం పట్టణంలోని సోషల్ వెల్ఫేర్ గురుకుల పాఠశాలలో నేషనల్ సైన్స్‌డేను పురస్కరించుకొని నిర్వహించిన సైన్స్ ఫోరంలో విఘ్నేష్ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయికి ఎంపికయ్యాడు. విఘ్నేశ్‌ను హెచ్ఎం రమేశ్, ఉపాధ్యాయులు అభినందించారు.

మార్కెట్‌కు ఐదు రోజుల సెలవులు

కేసముద్రం, ఫిబ్రవరి 20 : కేసముద్రం వ్యవసాయ మార్కెట్‌కు ఈ నెల 21 నుంచి 25వ తేదీ వరకు ఐదు రోజులపాటు సెలవులు ప్రకటించినట్లు మార్కెట్ కార్యదర్శి అమరలింగేశ్వరరావు మంగళవారం తెలిపారు. మేడారం జాతరను పురస్కరించుకొని సెలవులు ప్రకటించామని రైతులు గమనించాలని కోరారు.

వినియోగదారులు సహకరించాలి

కురవి, ఫిబ్రవరి 20: మండల కేంద్రంలో బుధవారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడనున్నట్లు ఏఈ శారద తెలిపారు. గ్రామంలో మహాశివరాత్రి సందర్భంగా జాతర కోసం 11కేవీ లైన్‌పై చెట్లను తొలగిస్తున్నామని, ఉదయం 8నుంచి మధ్యాహ్నం 2గంటల వరకు విద్యుత్ సరఫరాను నిలిపివేయనున్నట్లు తెలిపారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

సమస్యలను పరిష్కరించాలి

డోర్నకల్, ఫిబ్రవరి 20: డోర్నకల్ మున్సిపాలిటీలోని 13వ వార్డులో సమస్యలను తక్షణమే పరిష్కరించాలని సీపీఎం పట్టణ కార్యదర్శి దాసరి మల్లేశం అన్నారు. మంగళవారం సీపీఎం ఆధ్వర్యంలో 13వ వార్డులో సమస్యలపై సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మిషన్‌భగీరథ ద్వారా ఇంటింటికీ తాగునీళ్లు ఇవ్వాలన్నారు. దోమలను అరికట్టాలన్నారు.

వీధిలైట్లు ఏర్పాటు చేయాలి

చిన్నగూడూరు, ఫిబ్రవరి 20: మండల కేంద్రంలో వీధిలైట్లు లేక తీవ్ర ఇబ్బంది పడుతున్నామని గ్రామస్తులు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు గ్రామస్తులు మాట్లాడుతూ.. స్థానిక రామాలయం వీధి, పాత అంగడిబజార్ వీధులు సాయంత్రం ఆరు గంటలు దాటితే అంధకారంగా మారుతున్నాయని, జనం బయటికి రావాలంటే జంకుతున్నట్లు తెలిపారు. పంచాయతీ అధికారులు ఎన్నిమార్లు చెప్పినా పట్టించుకోవడంలేదన్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి, తక్షణమే మండల కేంద్రంలోని కాలనీల్లో వీధిలైట్లు ఏర్పాటు చేయాలని గ్రామస్తులు మాచర్ల నవీన్, ఈశ్వర్‌రావు, రషీద్, వెంకన్న, శ్రీను, సోమయ్య కోరారు.

ఏజెన్సీలో కూంబింగ్ నిలిపివేయాలి

బయ్యారం, ఫిబ్రవరి 20 : ఏజెన్సీలో పోలీసుల కూంబింగ్‌ను వెంటనే నిలిపివేయాలని సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా నాయకుడు ఊకె పద్మ, మైదాన మండల కార్యదర్శి మాదంశెట్టి నాగేశ్వర్‌రావు అన్నారు. అక్రమ అరెస్టులు, కూంబింగ్‌లను నిరసిస్తూ మండల కేంద్రంలో బైక్ ర్యాలీ, బస్టాండ్ సెంటర్‌లో ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఈ నెల 14వ తేదీన సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి అశోక్‌తో పాటు నలుగురిని అరెస్టు చేసిన పోలీసులు, వందలాది మందితో ఏజెన్సీలో కూంబింగ్ నిర్వహిస్తూ, గ్రామాల్లో భయానక వాతావరణం సృష్టిస్తున్నారని అన్నారు. కేంద్ర, రాష్ట్ర నాయకులు చంద్రన్న, సాదినేని వెంకటేశ్వరరావు, గోవర్ధన్, గౌని ఐలయ్య, మోకాళ్ల మురళీకృష్ణ, సీతారామయ్య, సాగర్, కొండన్న వంటివారిపై కుట్రతో కేసులు బనాయించి అరెస్టు చేశారని, వెంటనే విడుదల చేయాలని కోరారు. తమది ప్రజాపాలన అని కాంగ్రెస్ నేతలు ప్రకటిస్తున్నా.. పోలీసుల వైఖరి అందుకు భిన్నంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ మాజీ చైర్మన్ రామగిరి భిక్షం, పీవైఎల్ జిల్లా అధ్యక్షుడు తుడుం వీరభద్రం, జిల్లా ఉపాధ్యక్షుడు గౌని భద్రయ్య, ఏఐకేఎంఎస్ నాయకులు పాక వెంకన్న, మెంగు భగవాన్, గుండెబోయిన లింగమల్లు, భూషణ్‌రావు పాల్గొన్నారు.

బస్టాండ్ సెంటర్‌లో ధర్నా చేస్తున్న ఎన్డీ నాయకులు

ఘనంగా వేంకటేశ్వరుడి రథోత్సవం

డోర్నకల్, ఫిబ్రవరి 20 : పద్మావతీ సమేత వేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా మంగళవారం స్వామి వారి రథోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

రథంలో స్వామి వారిని ఊరేగిస్తున్న భక్తులు

ఇంటర్ పరీక్షలకు ఏర్పాట్లు చేయాలి

అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో

మహబూబాబాద్ రూరల్, ఫిబ్రవరి 20 : ఈ నెల 28 నుంచి జరిగే ఇంటర్ పరీక్షలకు అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన సమీక్షలో ఆయన మాట్లాడుతూ.. జిల్లాలో విద్యుత్, ఆర్టీసీ, పంచాయతీ, మున్సిపల్, శానిటేషన్, విద్యా అధికారులు సమన్వయంతో పరీక్షలు నిర్వహించాలన్నారు. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు పరీక్షలు ఉంటాయని, నిమిషం నిబంధన ఉన్నందువల్ల గంట ముందుగానే విద్యార్థులు పరీక్ష కేంద్రానికి వచ్చేలా అవగాహన కల్పించాలన్నారు. కేంద్రాల వద్ద తాగునీరు, వైద్య సదుపాయాలు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలన్నారు. ఫ్లయింగ్, సిటింగ్ స్క్వాడ్ బృందాలతో ఎప్పటికప్పుడు పరీక్ష కేంద్రాలను తనిఖీ చేయాలన్నారు. జిరాక్స్ సెంటర్లకు అనుమతి లేదని, సెంటర్ల వద్ద 144 సెక్షను అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇంటర్ అధికారి సత్యనారాయణ, డీఈవో రామారావు, ఆర్టీసీ డీఎం శివప్రసాద్ పాల్గొన్నారు.

'సీఎం రేవంత్‌వి విద్యార్థి వ్యతిరేక విధానాలు'

హనుమకొండ చౌరస్తా, ఫిబ్రవరి 20 : విద్యార్థి వ్యతిరేక విధానాలను సీఎం రేవంత్‌రెడ్డి అవలంబిస్తున్నారని, ప్రభుత్వం వచ్చి మూడు నెలలు గడుస్తున్నా విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లు విడుదల చేయలేదని ఏబీవీపీ వరంగల్ విభాగ్ కన్వీనర్ ఐతే నిఖిల్, జిల్లా కన్వీనర్ ఆరేపల్లి సుజిత్ అన్నారు. హనుమకొండ కలెక్టరేట్ ఎదుట మంగళవారం ధర్నా చేశారు.

రెండు ఇసుక ట్రాక్టర్లు, టిప్పర్ పట్టివేత

ఐనవోలు, ఫిబ్రవరి 20: ఇసుకను అక్రమంగా రవాణా చేస్తున్న రెండు ట్రాక్టర్లను పట్టుకున్నట్లు ఎస్సై అనిల్‌కుమార్ తెలిపారు. జఫర్‌గఢ్ మండలం కునూరులోని ఆకేరు వాగు నుంచి అక్రమంగా ఇసుకను తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను మండలంలోని వనమాలకనపర్తిలో పట్టుకొని పోలీస్‌స్టేషన్‌కు తరలించి కేసు నమోదు చేసినట్లు మంగళవారం ఎస్సై చెప్పారు.

ఉరేసుకొని వ్యక్తి ఆత్మహత్య

మహబూబాబాద్ రూరల్, ఫిబ్రవరి 20 : ఉరేసుకొని ఓ వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడిన ఘటన మండల శివారులో మంగళవారం జరిగింది. స్థానికుల కథనం ప్రకారం.. మండలంలోని బలరాంతండా జీపీకి చెందిన పెద్దపులి రమేశ్(36), శాంతి దంపతులకు ఇద్దరు కొడుకులు, కూతురు ఉన్నారు. వీరు తండాలో వ్యవసాయం చేసుకుంటూ జీవిస్తున్నారు. గత సంవత్సరం భార్య భర్తల మధ్య గొడవ జరగడంతో శాంతి పుట్టింటికి వెళ్లింది. దీంతో రమేశ్ తాగుడుకు బానిసయ్యాడు. గతంలో అరటిపండులో విషం పెట్టి కొడుకులకు తినిపించడంతో ఒకరు మృతిచెందగా, మరో కొడుకు ప్రాణాపాయం నుంచి బయటపడ్డాడు. ఈ విషయంలో రమేశ్ కొంత కాలంపాటు జైలు జీవితం గడిపి తిరిగి వచ్చాడు. మళ్లీ భార్యతో తరచూ గొడవపడడంతో భార్య పిల్లలను తీసుకొని పుట్టింటికి వెళ్లింది. దీంతో మనస్తాపం చెందిన రమేశ్ ఇంట్లో ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. భార్య శాంతి పోలీసులకు ఫిర్యాదు చేసింది.

పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి : కమిషనర్

డోర్నకల్, ఫిబ్రవరి 20 : మున్సిపాలిటీలో పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ నరేశ్‌రెడ్డి తెలిపారు. మంగళవారం ఆయన మున్సిపాలిటీ పరిధిలోని 13, 15వ వార్డుల్లో పారిశుధ్య పనులను పరిశీలించి మాట్లాడారు. చెత్తాచెదారాన్ని రోడ్లపై పడేస్తే జరిమానా విధిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ హెల్త్ అసిస్టెంట్ అహ్